# కల నిజమాయెగా!

పరుచూరి వేంకటేశ్వరరావు

"అమ్మా!!"

అది ఆకలి పిలుపు కాదు. జన్మనిచ్చిన తల్లికి కృతజ్ఞతా సూచకంగా చనిపోయే ముందు వేసిన కేక!

ఆ కుర్రాడు కారు క్రింద పడ్డాడు. అతని కేకకు అదిరిపడి కారు ఫుట్‌పాత్ మీదికి కంగారుగా వెళ్ళి ఆగింది.

"పట్టుకోండి .... పట్టుకోండి" అంటూ జనం కారుని చుట్టుముట్టేరు

"కారు నెంబర్ నోట్ చేయండి" ఓగొంతు అరిచింది.

"పట్టపగలే తాగి కారు నడుపుతున్నాడు ఉన్నండి వెధవని"

డ్రైవరు కారు దిగి రెండు చేతులూ జోడించేడు చెమట పడుతున్న ఆ చేతుల్ని సహాయం కోసం మార్చలేను అలాగే నిలబడ్డాడు

"ముందు ఆ కుర్రాడి సంగతి చూడండి" ఎవరో అన్నారు

అందరూ అటువెళ్ళేరు

"తలకి బాగా దెబ్బ తగిలింది పాపం!"

ఎవరిదో సానుభూతి

"బతికి దేమో!" ఇంకొకరి అనుమానం

"ఏమో. ఎవరికి తెలుసు. నాకైతే బతుకు కాదు!"

"మరయితే ఆసుపత్రికి పంపించండి"

"ఏనయ్యా డ్రైవరూ! కారు నడుస్తుందా?"

డ్రైవరు మాట్లాడలేదు కారు క్రింద పడ్డ కుర్రాడూ మాట్లాడటం లేదు దారిన పోతూ ఓ కుర్రాడు స్కూటరు ఆపాడు ఆ కుర్రాడు వృత్తిరీత్యా డక్టరు.

"తప్పుకోండి దారి వదలండి డక్టరు గారంట. దారి వదలండి"

డక్టరు కుర్రాడి పక్కన కూర్చుంటూ "బాబూ. నా స్కూటరు కాస జాగ్రత్త!" అన్నాడు జనం కేసి చూస్తూ

"మీరు ముందా పిల్లాణ్ని చూడండి మీ స్కూటరుకేం భయంలేదు" ఎవరో అభయమిచ్చేరు.

డక్టరు పథమ చికిత్స ప్రారంభించేడు

"డ్రైవర్!" కారులోంచి వచ్చిందా పిలుపు

"అమ్మా" అంటూ డ్రైవరు కారుడోరు తీసేడు

"అమ్మా" అంటూ కారు క్రింద పడ్డ కుర్రాడు మూల్గుతున్నాడు

"చచ్చిపోయాడా!" కారులో నుంచి ప్రశ్న లాంటి ఓ చూపు

"డాక్టరుగారు చూస్తున్నారమ్మా" డ్రైవరు సమాధానం చెప్పేడు.

"తప్పుకోండయ్యా. గాలి కావాలి. ఆ కుర్రాడికి గాలి కావాలి" డక్టరు విసుక్కుంటు న్నాడు.

డోర్ తీసేసరికి కారులో ఎవరున్నది జనం చూశారు

ఓ ముష్టిది కూర్చుని వుంది కారు వెనుక సీటులో

"అడుక్కుతినే దానికి కారా!" ఆశ్చర్య పోయేరు జనం

"అది ముష్టిది కాదురా రాణిశ్రీ సినీ స్టార్ ముష్టిదాని వేషంలో వుంది సరిగ్గా చూడు."

"అవును నిజమే. అయ్యబాబోయ్ ...."

కేకలు. ఈలలు. "రాణిశ్రీ .... రాణిశ్రీ...." అరుపులు

జనం తనని గుర్తించేరని గ్రహించింది రాణిశ్రీ కారు దిగి డ్రైవర్ కంటే వినయంగా చేతులు జోడించింది.

డాక్టరుగారి కోరికని జనం మన్నించేరు. అంతా రాణిశ్రీని చుట్టుముట్టి డాక్టర్ని. కుర్రాణ్ణి గాలికొదిలేసేరు ఇప్పుడు గాలంతా కుర్రాడిదే! డ్రైవరు దీనంగా కారుకి చేరువగా నిలబడ్డాడు.

"మీ కారా యిది!"

"ఇదేమిటండి ఇలాంటి డ్రైవర్ని పెట్టుకున్నారు?"

షాపువాడు కాయితాల్లేవన్నాడు. అగ్గిపెట్టెలు, సబ్బు బిళ్ళలు, కుక్కపిల్ల బిస్కట్లు వున్నాయన్నాడు. అవే కొన్నారు జనం. రాణిశ్రీ ఇంకా ఆటోగ్రాఫులు యిస్తూనే ఉంది. అగ్గిపెట్టెమీద ఒకరికి .... సబ్బుబిళ్ళ కాయితం మీద మరొకరికి అవేమిటా ఆటోగ్రాపుకి అడ్డురాలేదు.

"ఏ సినిమాలోదండీ ఈ వేషం?"

"మీరు 'చావుకోసం' సినిమాలో చాల బాగా చేసేరు"

"మా అభిమాన హీరో మునలిరావుగారితో మీరు ప్రస్తుతం ఏ సినిమాలో నటిస్తున్నారు?"

స్వతంత్రించి తీసుకొంది, 'ఆటోగ్రాఫ్' అంది. అలా వాళ్ళని సంతృప్తిపరచి. జనంలో చాలా మంది జేబులు తడుముకున్నారు పోయిన వస్తువుల కోసం కాదు ఈ అవకాశం మళ్ళీ రాదేమోనని అందిన కాగితం మీదల్లా సంతకం చేస్తోంది.





ఇన్ని ప్రశ్నలకి రాజేశ్వరి చిరునవ్వే జవాబుగా ఇచ్చింది.

"థాంక్సండి. ప్లీజ్!"

పాపం. రాజేశ్వరికి తెలుగు రాదు. ఓ అరవై తెలుగు సినిమాల్లో నటించేక ఇప్పుడిప్పుడే తెలుగు మాట్లాడ్డం నేర్చుకుంటోంది. ఈ సంగతి జనానికి తెలియటం రాజేశ్వరికి ఇష్టం లేదు. ఏం చేయాలి? తోచటం లేదు. వస్తే? ఎదురుగా ఉన్న అభిమాని చేతిలో పెన్ను

కాగితాల్లేక చొక్కా [illegible] కొందరు

[illegible] కాగితాల్లేకన్నారు. అగ్గి పెట్టెలు చొక్కా [illegible]. చిక్కపిల్ల చిన్నక్కల్లో వున్నాయన్నారు అవే కొన్నారు జనం. రాజేశ్వరి ఇంకా ఆటోగ్రావులు ఇస్తూనే ఉంది.

అగ్గిపెట్టె పైన ఒకటి....

చొక్కా చేతి కాలరు మీద మరొకటి....

కుక్కపిల్ల బిస్కట్లు పాకెట్ మీద యింకొంటికి ....

అవేవీ ఆటోగ్రాఫుకి అడ్డురాలేదు బాగా వుపయోగ పడ్డాయి కూడాను ఇప్పుడు జనం ఎక్కువయ్యేరు సందడిగా వుంది కూరల మార్కెటుగా మారిపోయిందా ప్రదేశం.

ట్రాఫిక్ పోలీసు హుటాహుటి కారు దగ్గర కొచ్చేరు

రాణిశ్రీని చుట్టుముట్టిన జనాన్ని వారించబోతే జనం అతన్నే ప్రక్కకు నెట్టేరు. అతను క్రింద పడబోయి నిలదొక్కుకున్నాడు.

అతని కంటికి డ్రైవరు కన్పించేడు. "లైసెన్స్ వుందా? 'సి' బుక్ వుందా?" అని దబాయించేడు డ్రైవరు మౌనంగా తలూపి అడిగినవన్నీ అందిస్తున్నాడు

కుర్రాడి దగ్గర కూర్చున్న డాక్టరు లేచి నిలబడ్డాడు జేబు రుమాలుతో చేతులు శుభ్రం చేసుకుంటూ స్కూటరు దగ్గర కొచ్చి నిలబడ్డాడు సిగరెట్ తీసి వెలిగించేడు.

రాణిశ్రీ దగ్గర ఆటోగ్రాఫ్ తీసికొని, అవిడ తాకి, రుద్దుకొని సంతృప్తిపడ్డ కొంతమంది డాక్టరు స్కూటరు దగ్గరకి రావటం చూసి ఆయన దగ్గరకొచ్చేరు

"ఎలా వుంది సార్?"

"బతుకు తాడంటారా?"

"ప్స్" అన్నాడు డాక్టరు.

"అయ్యో పాపం!"

"ఎవరి పిల్లాడో"

"జేబులు వెతకండి అడ్రసు దొరుకుతుందేమో"

కుర్రాడి జేబులు వెతుకుతోన్న దృశ్యం ట్రాఫిక్ పోలీసు కంటపడింది.

"ఏయ్. ఆగండి తీయ్ బయటకి చెయ్యి!" అంటూ పరుగెత్తుకొచ్చేడు.

"అడ్రస్ కోసమండీ" కూర్చున్నవాడు సంజాయిషీగా అన్నాడు.

"అయినా సరే శవాన్ని కదిలించకూడదు" అన్నాడు పోలీసు

"శవం అంటావేమయ్యా. ఇంకా ప్రాణముంటేనూ"

"ప్రాణం వుందా?"

"డాక్టరుగారు చూశారు లాభం లేదన్నారు పెద్దాసుపత్రికి తీసుకెడితే మంచిది రాణిశ్రీ గారినే కారులో తీసుకు పొమ్మని చెప్పండి కుర్రాడు బతుకుతాడేమో." అని సలహా యిచ్చేదో పెద్దమనిషి.

"లాభం లేదు ఆ కారు కదలటానికి వీలేదు" ట్రాఫిక్ పోలీసన్నాడు

"ఏవి రూల్సయ్యా బాబూ! పోనీ ఆటాక్సీని ఆపండి" అన్నాడు సలహా యిచ్చిన పెద్ద మనిషి

టాక్సీ రాణిశ్రీ కారుకి ముందు కొంచెం దూరంలో ఆగింది కుర్రాడు కొంచెం కదిలాడు

"ఏవిటి?" 'ఏవిటి?.... జనం మళ్ళీ అతనిచుట్టూ చేరేరు

"డాక్టరుగారూ! రావాలి!"

డాక్టరుగారూ! పరుగెత్తుకొచ్చేడు. కుర్రాణ్ణి చూశేడు అపైన జనాన్ని చూశేడు

"ఆఖరి క్షణాలు" అంటూ పెదవి విరిచేడు.

అయ్యో పాపం! ఆఖరి క్షణాల్లో వున్నాడట దగ్గర్లో తులసినీళ్లు దొరుకుతాయోమో చూద్దురూ! అంది ఒకావిడ

"ఇది తులసినీళ్ళు కాలమా! ఏమిటో ఆవిడ పిచ్చి!"

"బాబూ!.... నీ పేరేవిటి?"

"పేరేదయితేనేంలెండి ... రామా, క్రిష్ణా' అనిపించండి"

"అను బాబూ!"

కుర్రాడి పెదవులు కదులుతున్నాయి.

ఆ మాటలన్న పెద్దమనిషికి జనం కోలాహంలో కుర్రాడు ఏనన్నదీ వినిపించటం లేదు

"మీరంతా నిశ్శబ్దంగా వుంటే ఆ కుర్రాడి ఆత్మ శాంతిస్తుంది. అందరూ నిశ్శబ్దంగా వుండండి" అంటూ కసురుకున్నాడు పెద్దమనిషి

జనం అంతా అతని సలహాపాటించేరు

అందరూ అటే చూస్తున్నారు

"రామా, క్రిష్ణా అనదేమో నాస్తికుదేమో!" అన్నాడో ఆస్తికుడు పోనీ నీ ఆఖరి కోరికేదయినా వుంటే చెప్పుబాబూ! తీర్చగలితే తీర్చిస్తాను." అన్నాడు పెద్దమనిషి

కుర్రాడి ముఖం మీద బాధపోయి చిరునవ్వు వెలిసింది.

ఎవరో సన్నగా అన్నారు "చావు కళ!" అని

కుర్రాడు మాట్లాడటం మొదలెట్టేడు

"ష్! నిశ్శబ్దం"

"చెప్పుబాబూ! నీ ఆఖరి కోరిక ఏవిటి?

"నేను... నేను...."

"ఊఁ .. చెప్పుబాబూ!"

".... కారులో నా ..,అభిమా .. న....



## సమ్మెచేయనివారు


"దేశంలో సమ్మెలు చేసేవాళ్ళెవరెవరు" అడిగారు సోషల్ మాస్టారు.

"రైతులు, విద్యార్థులు, టీచర్లు, కార్మికులు, వర్తకులు, పోలీసులు," చెప్పాడు గోపి.

"మరి సమ్మెలు చేయని వాళ్ళు ఎవరు?" అడిగారు మాస్టారు.

"రాజకీయ నాయకులు.... సినిమా స్టార్లు...." చెప్పాడు గోపి.

-వై. హేమసుందర్‌రావు (దోర్నకల్)



నటి.... రా... ణీశ్రీ ... ని చూసి ... కారుని... ఆపబోయి ... కారు ... కింద ... అబ్బా! ... ఉః!"

"అవును బాబూ! మేమంతా చూశాం కానీ నీ ఆఖరికోరిక చెప్పు బాబూ!"

"నా.... ఆఖరికోరిక ..."

"చెప్పు నాయనా!"

"రాణీశ్రీ....ని.... చూడాలి!...."

జనంలో కోలాహలం.

"రాణీశ్రీని రమ్మనమండి. పాపం చూడాలంటున్నాడు"

"కొందరు రాణీశ్రీకి ఈ కబురు మోసుకెళ్ళి చెప్పేరు"

రాణీశ్రీ కుర్రాడి దగ్గరగా వచ్చింది.

కుర్రాడి మొహంలోకి చూస్తూ "హలో" అంది రాణీశ్రీ

కుర్రాడు చిరునవ్వు కోసం వెతుక్కుంటున్నాడు.

కృతజ్ఞత నిండిన కళ్ళతో కుర్రాడు చేయి ముందుకి చాచాడు

రాణీశ్రీ చేయి ముందుకి పోలేదు. ఉక్కు, మారిన అభిమానం అడ్డొచ్చింది. జనం ఆ దృశ్యం పరీక్షగా చూస్తున్నారని గ్రహించి, తప్పుగా భావించి చేయి అందుకోబోయింది. కానీ కుర్రాడి చేయి కట్టెలా కింద పడింది

"పాపం. పోయినట్టున్నాడు"

రాణీశ్రీ కళ్ళు తుడుచుకుంది

డ్రైవర్ని పిలిచి ఏదో మాట్లాడింది

డ్రైవరు కారులో వున్న సామాను తీసి టాక్సీలో పెట్టేడు.

రాణీశ్రీ టాక్సీలో కూర్చోబోతూ జనానికి మరోసారి నమస్కరించి కళ్ళు తుడుచుకుంది

"జనంలో కొంతమంది డ్రైవరు దగ్గరికెళ్ళేరు"

ఈ కుర్రాడి అంత్యక్రియలు ఘనంగా జరిపించమందా? అని ఒకతనడిగాడు


"పాపం, దుఃఖాన్ని ఆపుకోలేక పోయింది కదూ! అన్నాడు మరొకడు డ్రైవరు మౌనంగా ట్రాఫిక్ పోలీసు దగ్గరకెళ్ళి మాట్లాడుతున్నాడు డాక్టరు స్కూటర్ ప్రాణం తీస్తున్నాడు స్టార్ కావటం లేదు.

రాణీశ్రీకి జరిగిన సంఘటన చూసి ముచ్చెమటలు పట్టలేదు

మేకప్ సరిచేసుకుంటూ, అద్దంలో చూసుకుని సీటు వెనక్కి జేరబడింది.

సినిమాలో నటించాలంటే ఏం చేయాలో రాణీశ్రీకి తెలుసు! తెలుసుకున్న విషయాలన్నీ ఆచరణలో పెట్టింది ఎవరికంటా పడకుండా చీ(కటి) వ్యాపారం చేసింది ఎదిగింది. తను ఎవరి దగ్గర ఎన్ని గంటలున్నది ఒక్క డ్రైవరుకే తెలుసు అందుకే ఈ డ్రైవరు మారితే బాగుండును అనుకొంది. కానీ ఏ కారణం లేకుండా డ్రైవర్ని మార్చలేదు వాళ్ళకేదో యూనియన్ తగలబడింది ఏం చేయలేక వూరుకొంది 'ఇప్పుడీ యాక్సిడెంట్ పుణ్యమా అని మరో డ్రైవర్ని చూసుకోవచ్చు. పాత వ్యాపారాన్ని కొత్తగా చేసుకోవచ్చు" అని మనసులో అనుకొంది రాణీశ్రీ

టాక్సీ రోడ్డుమీద మెత్తగా జారిపోతోంది


జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి. - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దానికదే సాటి.

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.




రీటా

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును

ఇప్పుడు సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది.